ఈనాటి

PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 150 | శనివారం 28 ఫిబ్రవరి 2026 | పేజీలు -6 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



## ఆశాజనకంగా సేంద్రియసాగు

- అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి..
- సేంద్రియ వ్యవసాయానికి ప్రభుత్వ ప్రోత్సాహం..
- డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన ..
- ఉద్యానపంటలతో రాయలసీమకు ఆదాయాభివృద్ధి..
- గత ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయరంగం నష్టం
- వ్యవసాయ బడ్జెట్‌పై చర్చలో సిఎం చంద్రబాబు..

**అమరావతి (తెలుగోడు),ఫిబ్రవరి 27 :**

జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవర ఆరోపణలు చేశారు. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో ఏపీకి పదిశాతం వాటా ఉందని ప్రస్తావించారు. శుక్రవారం వ్యవసాయ రంగం బడ్జెట్‌పై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ఉద్యానపంటల దిగుబడుల్ని నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమమేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా.. చర్యలు చేపట్టామని ప్రకటించారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ ఉంది.రాయలసీమలోని 20 లక్షల హెక్టార్ల ఉద్యానపంటల్ని 40లక్షల హెక్టార్లకు పెంచుతాం. దిగుబడులను వెయ్యి మిలియన్ టన్నులకు పెంచుతాం. రూ.30వేల 2లో

## మా పెళ్లి విందుకు రండీ..!

మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట



**న్యూఢిల్లీ (తెలుగోడు),ఫిబ్రవరి 27 :**

గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసిప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం.. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా రిసెప్షన్ నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. విజయ్, రష్మికలు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని అహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## అభియోగాలే తప్పా ఆధారాలు లేవు



- ఢిల్లీ మద్యం కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు..
- ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు..
- కేజ్రీవాల్, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత..

**న్యూఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను (మిగతా 2లో)

## కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్



- మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా..
- నేను నిర్దోషినని కోర్టు నిరూపించింది..
- కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజీవ్రాల్ మీడియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను (మిగతా 2లో)

## యూనివర్సిటీలను భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం




- 12వ రోజుకు చేరుకున్న ఎపి అసెంబ్లీ సమావేశాలు..
- వాట్సాప్ ద్వారా 943 రకాల సేవలు అందిస్తున్నాం..
- ప్రశ్నోత్తరాల సమయంలో సభలో లోకేశ్ ...

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు 12వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ప్రశ్నోత్తరాలతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభ కార్యకలాపాలను ప్రారంభించారు. ప్రస్తుతం 943 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇప్పటి వరకు కోటి 40 లక్షల మంది ప్రజలు ఈ సేవలను పొందారని వివరించారుఏపీ శాసనసభలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ఎమ్మెల్యే వాల్మీకి పార్థసారథి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. . వాట్సాప్ గవర్నెన్స్‌కు కృత్రిమ మేధస్సును జోడించి యూజర్ ఫ్రెండ్లీగా మార్చామని చెప్పారు. ఉన్న సౌకర్యాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా చేశామని తెలిపారు. ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. వేగంగా స్పందించడం, రసీదులు తక్షణమే అందించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. సభ్యులు క్షేత్రస్థాయి పరిస్థితులపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలన్నారు. మనమిత్ర 2.0ను త్వరలో ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి లోకేశ్ సభలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆంధ్రా విశ్వవిద్యాలయం వసతి గృహాల్లో రోజువారీ వేతనాలు, ఎన్ఎంఆర్ ఉద్యోగుల వేతనాలపై ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రశ్నలేవనెత్తారు. వైసీపీ హయాంలో ఉద్యోగుల కేటగిరి మారుస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. చిన్నస్థాయి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే సభలో కోరారు. మరో ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఆంధ్రా యూనివర్సిటీని అప్పటి (మిగతా 2లో)

## నీ మున్సిపాలిటీ భేష్ ప్రభాకర్



- జెసి ప్రభాకర్‌రెడ్డిని అభినందించిన మంత్రి లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు..
- తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధిని వివరించిన జెసి..

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ మునిసిపాలిటీ భేష్ ప్రభాకర్ అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డిని అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ లను అమరావతి లోని సచివాలయం నందు తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి జేసీ ప్రభాకర్ రెడ్డి కలిశారు. ఈసందర్భంగా తాడిపత్రి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. తాడిపత్రి మున్సిపాలిటీలో ఇటీవల ప్రారంభించిన సోలార్ ప్లాంట్ తో దాదాపు 22 లక్షల రూపాయల విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని తెలిపారు. హిందూ స్మశానవాటికలో చేస్తున్న అభివృద్ధి పనులు, నూతనంగా ఏర్పాటు చేయనున్న మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ గురించి జెసి వివరించారు. తాడిపత్రి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఒక నమూనాను కూడా చంద్రబాబు, లోకేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ మునిసిపాలిటీని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేస్తున్నావ్ .. భేష్ ప్రభాకర్ అంటూ జెసి ప్రభాకర్ రెడ్డిని అభినందించారు. అనంతరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి పప్పూరు శ్రీ ఆశ్వర్థ నారాయణ స్వామి ఆలయ అభివృద్ధి కోసం 2 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని విన్నపించగా, త్వరలో మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సచివాలయంలో (మిగతా 2లో)

## 93 వేల మంది చేనేత కార్మికులకు పెన్షన్

నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నాం అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి సవిత



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 27:**

వ్యవసాయం తర్వాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడ్డారని మంత్రి సవిత తెలిపారు. చేనేత కార్మికులకు సంక్షేమ పథకాల తో పాటు అండగా నిలుస్తున్నామని చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమంపై అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు ప్రశ్న (మిగతా 2లో)

## చదువు కోసం పసి మనసుల అడవి బాట



- ప్రతిరోజూ12 కిలోమీటర్ల ప్రమాదకర ప్రయాణం..
- వర్షంలో వాగులు...ఎండలో వన్యప్రాణుల భయం..
- రోడ్డు లేక వైద్యసేవలకు దూరమైన గిరిజనులు..
- మధ్యలోనే చదువు మానేస్తున్న చిన్నారులు..
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చొరవ కోరుతున్న చిన్నారులు..

**విజయనగరం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

విజయనగరం జిల్లా ఎస్.కోట మండలంలోని మారుమూల గిరిజన గ్రామం రాయపాలెం విద్యార్థుల పరిస్థితి ఆవేదన కలిగిస్తోంది. చదువు కోసం ప్రతిరోజూ 12 కిలోమీటర్ల మేర అడవి మార్గంలో, కొండలు ఎక్కుతూ దిగుతూ పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. ప్రమాదకర దారినే ఆధారంగా చేసుకుని చిన్నారులు తమ భవిష్యత్తు కోసం నడుస్తున్నారు.విద్యార్థులు వెళ్లే దారి రాళ్లు, మట్టి, లోయలతో నిండిపోయి ఉంది. వర్షాకాలంలో చిన్న వాగులు పొంగిపొర్లి దారి పూర్తిగా తెగిపోతుంది. ఎండాకాలంలో అడవిలో సంచరించే వన్యప్రాణుల భయం వెంటాడుతోంది. కొందరు చిన్నారులు జారి పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. పిల్లలు సురక్షితంగా తిరిగి వచ్చే వరకు తల్లిదండ్రులు భయాందోళనలతో గడుపుతున్నారు.రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆసుపత్రికి చేరుకోవడం పెద్ద సవాలుగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్తులు డోలీల్లో మోసుకుంటూ కొండ దారులు (మిగతా 2లో)

## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

పరిశీలనలో ఉందన్న ఎన్నికల సంఘం ఛైర్మన్




**చెన్నై (తెలుగోడు), ఫిబ్రవరి 27:**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ పక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయ (మిగతా 2లో)

## పోలవరం ఎడమ కాలువకు గతంలో పైసా వెచ్చించలేదు


- కూటమి అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు ఖర్చు..
- మంత్రి నిమ్మల రామానాయుడు..



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 27:**

ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు ఖర్చు చేసినట్టు వెల్లడించారు. ఈ ఏడాదిలోనే ఎడమ కాలువ పనులను పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు (మిగతా 2లో)

# ఆశాజనకంగా సేంద్రీయ సాగు



(మొదటి పేజి (తరువాయి)

కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తాం. మౌలిక వసతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తాం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. అందరికీ ఇళ్లు ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం అన్నారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోంది. హౌసింగ్‌లో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోంది. ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తాం. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తాం. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసింది. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం. 2029లోగా అందరికీ ఇంటి స్థలాలూ, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా' అని చంద్రబాబు అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించటం ద్వారా పంటలకు మంచి ధర లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రతి ఏడాది రూ.13,722కోట్లను వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతన్నలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్నదాత సుఖీభవం కింద రూ.7వేలు ఇస్తే... కూటమి ప్రభుత్వంలో రూ.14వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా పేరు చెప్పి జగన్ హయాంలో ప్రభుత్వం నుంచి వచ్చే మిగతా ప్రోత్సాహకాలూ కూడా ఆపివేసిందని ఆగ్రహించారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.10వేల కోట్లకు పైగా అన్నదాతలకు ఇచ్చామని చెప్పుకొచ్చారు. రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు తాము చెల్లించామని స్పష్టం చేశారు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్నదాతల ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కృత్రిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని వివరించారు. కృత్రిమ మేథ అందించే వ్యవసాయ శాస్త్రవేత్తలను రైతుల కోసం నియమిస్తామని తెలిపారు. 8వేలకు పైగా గ్రామాల్లో 15లక్షల మంది రైతన్నలు ప్రకృతి సేద్యం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. 40లక్షల మంది అన్నదాతలను ప్రకృతి సేద్యం వైపు మళ్లించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20లక్షల హెక్టార్లనూ.. 40లక్షల హెక్టార్లకు పెంచుతామని వివరించారు. ఉద్యాన పంటల దిగుబడులను 400మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామని తెలిపారు. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. మౌలిక వసతుల కోసం రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తామని, లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జీడిపప్పు పరిశ్రమ దెబ్బతింటోంది

## క్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలి
## వెటర్నరీలో పోస్టులు భర్తీ చేయకపోతే నష్టం

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 27 :** ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైన ఒంగోలు జాతి పశు సంపద నశించిపోతోందని, దీన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో ఫొటోల్లో చూసుకోవడం తప్ప పశువులు కనిపించవని విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అసెంబ్లీలో పశుసంవర్ధకశాఖ, పిషరీస్ డిమాండుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రసుత్తం 3000 వేలకు మించి పశువులు లేవని అన్నారు. వీటిని బ్రెజిల్ అభివృద్ధి చేసుకుంటోందని, ఆదేశ ఆర్థిక వ్యవస్థలో ఒంగోలు జాతి పశువులు కీలకంగా ఉన్నాయని తెలిపారు. దేశం నుండి అక్రమ రవాణా దీనికి ప్రధాన కారణంగా ఉందని వివరించారు. ఇక్కడ నుండి కొల్‌కతా అక్కడ నుండి బంగ్లాదేశ్ వెళ్లిపోతున్నాయని పేర్కొన్నారు. వీటిని నివారించాలని, దీనికోసం జియో ట్యాగింగ్ చేపట్టాలని సూచించారు. అలాగే టిటిడికి ఒంగోలు జాతి పశు సంరక్షణ అప్పగిస్తే సొంతంగానే నెయ్యి ఉత్పత్తిచేసుకునే స్థాయికి చేరుకుంటుందని, విమర్శలూ ఉండవని అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ వైసిపి పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండోస్థానంలో ఉందని, కూటమి 20 నెలల పాలనలో 140 మంది రైతులు మాత్రమే ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. బబ్బిలి ఎమ్మెల్యే రావు వెంకట శ్వేతాచలపతి కుమారకృష్ణ రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వెటర్నరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకపోతే పశు సంపదను కాపాడుకోలేమని అన్నారు. అలాగే మొక్కజన్నపంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. అగ్రిఫార్మ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం గంజాయి రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చిందని, వ్యవసాయం దెబ్బతిందని అన్నారు. ఎరువులు పురుగుమందుల వాడకం పెరిగిందని, దీనివల్ల క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉందని అన్నారు. పంజాబ్ నుండి ఢిల్లీకి ఒక రైలు వెళుతుందని, అందులో ఎక్కువమంది క్యాన్సర్ రోగులే ఉంటారని అన్నారు. అటువంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ వ్యవసాయంలో కూలీల కొరతను నివారించేందుకు యాంత్రీకరణను ప్రోత్సహించాలని అన్నారు. మొక్కజన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ జీడిపప్పును దిగుమతి చేసుకుంటున్నామని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దిగుమతి చేసుకున్న జీడిపప్పుకు ప్రాసెసింగ్ చేస్తున్నామని, అదే ప్రాసెసింగ్ ఎగుమతిదారులు ఏర్పాటు చేసుకుంటే శ్రీకాకుళం జీడిపప్పు పరిశ్రమ దెబ్బతినిపోతుందని అన్నారు. జీడిపప్పువల్ల రూ.2000 కోట్ల రెవెన్యూ వస్తోందని తెలిపారు.

# ఆప్కోలో డిజిటలైజేషన్ విధానం

## స్కోచ్ అవార్డు సాధించినట్లు మంత్రి వెల్లడి

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 7:** ఆప్కోలో డిజిటిలైజేషన్ విధానం అమలుకు స్కోచ్ అవార్డు లభించిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో చేనేత రంగ అభివఅద్ధికి పెద్ద పీట వేస్తూ వస్తోందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేతన్నలకు వ్యక్తిగతంలో ఆర్థికభరోసా కలిగించేలా సంక్షేమ పథకాలు అమలుతో పాటు వారికి ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంట్లు తెలిపారు. ముఖ్యంగా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచే లక్ష్యంతో ఆప్కోను బలోపేతం చేస్తున్నా మన్నారు. ఈ క్రమంలో ఆప్కోలో డిజిటిలైజేషన్ చేపట్టామని తెలిపారు. ఫోన్ పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖాధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి ఎన్నో డిజిటల్ విధానాలను ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఈ కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఆప్కోలో చేపట్టిన సంస్కరణలతో అమ్మకాలు పెరిగాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన డిజిటిలైజేషన్‌కు స్కోచ్ అవార్డు లభించిందని తెలిపారు. గతేడాది రాష్ట్రంలో చేనేత, హస్త కళల ఉత్పత్తులకు ఏడు ఓడీ ఓపీ అవార్డులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ÷-జడెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లకు విశేష స్పందన లభించిందని మంత్రి సవిత తెలిపారు. ఈ నెల 19వ



తేదీన అసెంబ్లీ స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు ఈ స్టాళ్లను ప్రారంభించారని తెలిపారు. ప్రఖ్యాతగాంచిన పొందూరు షర్ట్ లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను ఈ స్టాళ్లలో అమ్మకానికి పెట్టినట్లు పేర్కొన్నారు. ఆకర్షణీయమైన రంగుల్లో ఉన్న చేనేత చీరలు, షర్ట్‌లు, మోడి జాకెట్ల కొనుగోలుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి అనుచరులు, అధికారులు ఆసక్తి చూపారన్నారు. వారం రోజుల పాటు నిర్వహించిన స్టాళ్లలో రూ. 35 లక్షలకు పైగా అమ్మకాలు జరిగాయన్నారు.

# అభియోగాలే తప్పా..ఆధారాలు లేవు

(మొదటి పేజి (తరువాయి)

డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు దిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

# కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

(మొదటి పేజి (తరువాయి)

మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజ్రీవాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్య దారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ముందు కన్నీరు పెట్టుకున్నారు. తీర్పు తర్వాత, తనపై ఉన్న కేసు పూర్తిగా కల్పితమని మరోసారి పునరుద్ఘాటించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడానికి స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని ఐదుగురు ప్రముఖ నాయకులను జైలులో పెట్టారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇది భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదని అన్నారు. తాను ఆరు నెలలు జైలులో ఉన్నానని, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాదాపు రెండు సంవత్సరాలు జైలులో గడిపారని తెలిపారు. ఈ లిక్కర్ వ్యవహారం కల్పితమని, తన ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా దుష్ప్రచారం చేస్తున్నారని కేజ్రీవాల్ అన్నారు. టీవీ ఛానెళ్లలో తనను పదే పదే అవినీతిపరుడిగా చిత్రీకరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

# అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

## 45శాతం తగ్గిన విద్యార్థుల సంఖ్య
## ఇండియన్ మేనేజ్‌మెంట్ కోర్సులకు పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 25 :** ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాలనేది ఒకప్పుడు ఎంతోమంది భారతీయ విద్యార్థుల కల. కానీ.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికాలో వీసాలపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాకు వెళ్లి చదువుకోవాలనే భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అమెరికా యూనివర్సిటీల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆగస్ట్ 2025 నాటికి 45 శాతం తగ్గిందని శ్వేతపత్రంలో స్పష్టం చేసింది. అయితే.. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇండియన్ గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌కు దరఖాస్తుల సంఖ్య అంతర్జాతీయంగా 25 శాతం పెరగడం విశేషం. వీసా పాలసీల్లో నెలకొన్న సమస్యలు, గందరగోళం కారణంగా.. ఉత్తర అమెరికా స్టడీ కారిడార్ ఆధిపత్యం దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం.. ఆసియా దేశాలకు, ఐరోపా దేశాలకు అనుకూలంగా మారింది. అంతర్జాతీయంగా ఆసియా, ఐరోపా దేశాల్లో విదేశీ విద్యార్థుల దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కెనడా, అమెరికా, జబలో వీసా విధానంలో మార్పులు, రాజకీయ పరిస్థితులు వీసా దరఖాస్తులు తగ్గడానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. అమెరికాలో చదువుకోవాలనుకునే మన దేశ విద్యార్థులకు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు కష్టాలు తెచ్చిపెడుతున్న సంగతి తెలిసిందే. వీసా రూల్స్?ను కఠినతరం చేయడం, వలస చట్టాలకు ట్రంప్?పదును పెట్టడంతో అక్కడ చదువుకోవాలనుకునే వారికి ఈ నిర్ణయాలు తలనొప్పిగా మారాయి. గతంలో ఎన్నడూ లేనంతగా విద్యార్థుల వీసాలు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసా వచ్చినవాళ్లు అక్కడ చదువుకుందామని అనుకున్నా.. ఆ చదువుల ఖర్చు తడిసి మోపెడవుతున్నది. ఇటు పార్ట్? టైం జాబ్?లు చేసుకోవడానికీ అవకాశాలు లేకుండా పోతుండడంతో అమెరికా మీద స్టూడెంట్స్? ఆశలు వదిలేసుకుంటున్నారు. ఆ దేశానికి బదులు ఇతర దేశాలపై ఆసక్తి చూపిస్తున్నారు.అమెరికాలో ఫీజులు కూడా భారంగా మారుతున్నాయి. గత ఐదేండ్లతో పోలిస్తే అక్కడ చదువుల ఖర్చులు రెట్టింపయ్యాయి. ప్రస్తుతం ప్రైవేట్?వర్సిటీల్లో చదవాలంటే రూ.40 లక్షల దాకా ఖర్చు చేయాల్సి వస్తున్నది. గతంలో రూ.25 లక్షల వరకు ఖర్చుయ్యేది. ప్రభుత్వ వర్సిటీల్లో చదివేందుకు రూ.17 లక్షల దాకా ప్రస్తుతం ఖర్చు చేయాల్సిన పరిస్థితులున్నాయని, గతంలో అందులో సగమే ఉండేదని స్టూడెంట్స్ చెబుతున్నారు. ఇప్పుడు తిండి తిప్పలు, ఇతరత్రా ఖర్చులకూ ఏటా రూ.12 లక్షలు, హెల్త్? ఇన్సూరెన్స్?కు మరో రూ.లక్షన్నర దాకా ఖర్చు చేయాల్సి వస్తున్నదని అంటున్నారు.

# మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

## జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమీక్ష
## అక్రమ రవాణా, వినియోగంపై కఠిన ఆదేశాలు

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 27:** మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించబడింది. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు చేపట్టిన చర్యలపై సమగ్ర సమీక్ష చేపట్టారు.ఈ సమావేశానికి జిల్లా పోలీసు అధికారి సతీష్ కుమార్, కమిటీ సభ్యులు, అనంతపురం ఉప కమిషనర్ నాగ మద్దయ్య, సహాయ కమిషనర్ హనుమంతరావు, అదనపు పోలీసు అధికారి అంకిత సురాన, పుట్టపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద నాయక్, ఉప పోలీసు అధికారులు, జిల్లా ఇన్స్పెక్టర్లు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

సమావేశంలో మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన తనిఖీలు, అమలు చర్యలు, అవగాహన కార్యక్రమాలు, నిఘా చర్యలు, విభాగాల సమన్వయంపై అధికారుల నివేదికలు స్వీకరించారు. జిల్లాలో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల పూర్తిస్థాయి నిర్మూలనే జిల్లా పరిపాలన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో మరింత చురుకుగా పనిచేయాలని, నిఘాను బలోపేతం చేయాలని, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షణ,



సమాచార సేకరణ, అక్రమ కార్యకలాపాల గుర్తింపును వేగవంతం చేయాలని ఆదేశించారు.విద్యాసంస్థల్లో యువతలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించాలని సూచించారు. సమన్వయపూర్వక చర్యలు, కఠిన అమలు, నిరంతర పర్యవేక్షణతో శ్రీ సత్యసాయి జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉప పోలీసు అధికారులు విజయకుమార్, శివన్నారాయణ స్వామి, నరసింగప్ప, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలను భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం

(మొదటి పేజి (తరువాయి)

వీసీ ప్రసాద్ రెడ్డి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారని, యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. దీనిపై మంత్రి లోకేశ్ సమాధానం ఇస్తూ.. వైసీపీ హయాంలో ఆంధ్రా విశ్వవిద్యాలయం దేశ స్థాయి ర్యాంకింగ్స్‌లో 72వ స్థానానికి పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టాప్ 10 స్థాయికి తీసుకొచ్చామని చెప్పారు. యూనివర్సిటీ వందేళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్ర విశ్వవిద్యాలయాలన్నింటినీ భ్రష్టు పట్టించారని మంత్రి ఆరోపించారు. యూనివర్సిటీలలో అన్ని రకాల ఉద్యోగులపై ఆడిట్ జరుగుతోందని లోకేశ్ వెల్లడించారు. ఆడిట్ పూర్తి చేసిన తర్వాత పదోన్నతులు, నియామకాలు, పర్మినెంట్ చేయడంపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి అక్రమాలపై విజిలెన్స్ విచారణ ముమ్మరం చేస్తామని మంత్రి లోకేశ్ తెలియజేశారు.

# చేనేత కార్మికులకు పెన్షన్

(మొదటి పేజి (తరువాయి)

లేవనెత్తగా.. మంత్రి సవిత సమాధానమిచ్చారు. వైసీపీ హయాంలో చేనేత సంక్షేమ పథకాలు రద్దు చేశారని.. థ్రిఫ్ట్ నిధులను నిలిపివేశారని ఆరోపించారు. ప్రస్తుతం 50 ఏళ్లు దాటిన చేనేత కార్మికులందరికీ నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. 93 వేల మంది చేనేత కార్మికులు ఈ పెన్షన్ పొందుతున్నారని మంత్రి వివరించారు. ఎప్రిల్ నుంచి పవర్ లూం, హ్యాండ్ లూంలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. వడ్డీ భారం తగ్గించేందుకు పావలా వడ్డీకే రుణాలు అందిస్తున్నామన్నారు. ముడి సరుకు సరఫరాపై 15 శాతం రాయితీ ఇస్తున్నామని, ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద చేనేతలకు 10 అవార్డులు వచ్చాయని చెప్పారు. వైసీపీ హయాంలో కేంద్రం నుంచి అప్కో పేరిట రూ.120 కోట్లు తెచ్చి దారి మళ్లించారని, దీనివల్ల చేనేత కార్మికులు ఇబ్బంది పడ్డారని మంత్రి సవిత సభలో తెలియజేశారు.

# పైసా..వెచ్చించలేదు

(మొదటి పేజి (తరువాయి)

స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌పై అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించినట్టు తెలిపారు. 8 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నీరు సరఫరా చేయడమే లక్ష్యమని వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు అందించాలనే ఆలోచనతో ప్రాజెక్ట్ ముందుకు సాగుతోందని మంత్రి చెప్పారు. ప్రస్తుత బ్జడెట్‌లో పేజ్-1, పేజ్-2 పనుల కోసం రూ.600 కోట్లు కేటాయించామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని మిగతా ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించామని తెలిపారు. రమణయ్యపేట ఛానల్ ఆక్రమణలపై ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కూడా మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. రమణయ్యపేట కాలువ ఆక్రమణలు కాకినాడ రూరల్ మండలం గుండా వెళ్తున్నట్టు తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు ఉమ్మడి సర్వే నిర్వహిస్తున్నాయని, ఇప్పటి వరకు 84 ఆక్రమణలు జరిగాయని గుర్తించినట్లు చెప్పారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకుని ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొన్ని చోట్ల ఇరిగేషన్ భూమిని ఇళ్ల స్థలాలుగా మార్చాలని కోరుతున్నారన్నారు. అలా చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. డ్రైనేజి వ్యవస్థను ప్రక్షాళన చేయడంపై దృష్టి సారించామని మంత్రి తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ ప్రాంతంలో డ్రైనేజి వ్యవస్థ, ఇరిగేషన్ కెనాల్‌లను మున్సిపాలిటీకి అప్పగించాలా, ఇరిగేషన్ చేయాలా అనే అంశంపై సందిగ్ధం నెలకొందని, దీనిపై సమీక్ష చేసి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# తమిళనాట ఒకేవిడతలో ఎన్నికలు

(మొదటి పేజి (తరువాయి)

వంతంగా ఈ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను వెర్గి÷ చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

# నీ మున్సిపాలిటీ భేష్ ప్రభాకర్

(మొదటి పేజి (తరువాయి)

అదేవిధంగా సచివాలయంలో న్యాయశాఖ మంత్రి ఫారూఖ్ ని, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ని, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావుతో జేసీ ప్రభాకర్ రెడ్డి కలిసి మాట్లాడారు. తాడిపత్రి మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైనవి మంత్రుల వద్ద వివరించి నిధుల విడుదలకు సహకరించి తాడిపత్రి నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు తోడ్పాటునివ్వాలని జేసి ప్రభాకర్‌రెడ్డి కోరారు. తాడిపత్రి అభివృద్ధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని, ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని తాడిపత్రిని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామని జేసి వివరించారు.

# చదువుకోసం పసిమనసుల అడవిబాట

(మొదటి పేజి (తరువాయి)

దాటాల్సి వస్తోంది. వైద్యసేవలు ఆలస్యమవడంతో ప్రాణాపాయం ఏర్పడిన సందర్భాలు ఉన్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. అభివృద్ధి నగరాలకు మాత్రమే పరిమితమైందని, తమ గ్రామం మాత్రం నిర్లక్ష్యానికి గురైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దూర ప్రయాణం కారణంగా కొంతమంది చిన్నారులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్న తరగతుల విద్యార్థులు, బాలికలు ఈ కష్టాలను భరించలేక విద్యకు దూరమవుతున్నారు. సమయానికి పాఠశాలకు చేరుకోలేక హాజరు తగ్గిపోవడం మరో సమస్యగా మారింది. అడవి బాటే వారి విద్యకు అడ్డంకిగా మారింది.

గ్రామస్తులు పలుమార్లు అధికారులను కలిసినా స్పష్టమైన పరిష్కారం లభించలేదని చెబుతున్నారు. అటవీ అనుమతుల పేరుతో రోడ్డు పనులు వాయిదా పడుతున్నాయని ఆరోపిస్తున్నారు. దశాబ్దాలుగా పాలకులు మారినా తమ పరిస్థితి మారలేదని గిరిజనులు వాపోతున్నారు. తమకు పెద్ద సౌకర్యాలు అవసరం లేదని, పిల్లలు సురక్షితంగా పాఠశాలకు వెళ్లేందుకు ఒక రహదారి మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని అటవీ క్లియరెన్స్ సమస్యలను పరిష్కరించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. 12 కిలోమీటర్ల కష్టమైన అడవి ప్రయాణానికి ముగింపు పలికి, నాణ్యమైన రహదారి ఏర్పడితే తమ పిల్లల భవిష్యత్తు మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి నీటిశుద్ధి యంత్రం వితరణ

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి యాడికి గ్రామానికి చెందిన ఓ దాత తాగునీటి శుద్ధి యంత్రం అందజేశారు. అనంతపురం నగరంలో స్థిరపడిన దాత యాడికి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన సమయంలో రోగులు నీటి సమస్య ఎదుర్కోవడం గమనించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని రోగులకు ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా నీటి శుద్ధి యంత్రం అందజేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా దాతకు వైద్య అధికారులు, సిబ్బంది, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ ఆసుపత్రిలో ఇన్వర్టర్ బ్యాటరీలు నాలుగు అవసరం ఉన్నాయని, కరెంటు పోయిన సమయంలో మందులు ఫ్రిజ్‌లో పెట్టుకోవడానికి చాలా ఇబ్బందిగా ఉందని అధికారులు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి బ్యాటరీలు అందించాలని సిబ్బంది కోరారు.



యాడికి ప్రభుత్వ వైద్యశాలకు నీటిశుద్ధి యంత్రం అందించిన దృశ్యం



అన్నదానం చేస్తున్న నిత్యసురభి ట్రస్టు సభ్యులు

## విద్యార్థులకు నిత్యసురభి అన్నదానం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్. డా. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు శుక్రవారం అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు బి క్రాంతి కిరణ్, శ్రీమతి మాధురి దంపతుల చిన్న కుమార్తె శాన్విక, పెద్ద కుమార్తె శర్వాణి పుట్టినరోజు సందర్భంగా ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి సహకారం అందించారు. విద్యార్థులకు అన్నదానం, ఒక బియ్యం ప్యాకెట్ అందించారు. అనంతరం ఆహారం ఆరోగ్యం, సమయం విలువ తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఉన్న దానిలో విద్యార్థులు సర్దుకుపోయే మనస్తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. సమయానికి భోజనం చేసి, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. చదువుకు మించిన సంపద లేదన్న విషయాన్ని గ్రహించి ప్రతి ఒక్కరూ చదువులో రాణించాలన్నారు. మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని, సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని చెప్పారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద, చక్రపాణి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



సమస్యలను డాక్టర్ సురేష్ బాబుకు వివరిస్తున్న స్థానికులు

## సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ..**

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్ద తాండ పంచాయతీ పరిధిలోని బండ కొత్తూరు తాండలో గ్రామ దేవత గుడి స్థలాన్ని పరిశీలించి, చలిమిచేను తండాలో త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర వాటిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత మునస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద్ రెడ్డి కార్యదర్శి కామరాజు నాయక్, జిల్లా నేత కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్లు రామ్మూర్తి, మహమ్మద్ రఫీ, జెయి, కన్నన్, బాలరాజు, భాస్కర్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి డివిజన్ మార్పు వెనుకబడిన ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడమే!

అనంతపురం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా పేరుగాంచిన కళ్యాణదుర్గంలో గల ఆర్ అండ్ బి డివిజన్ ను ఎత్తివేయడం ఆ ప్రాంతాన్ని కూటమి ప్రభుత్వం మరింత నిర్లక్ష్యం చేయడమే.



కొత్తగా హిందూపురంను ఆర్ అండ్ బి డివిజన్‌గా చేయడం ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం ఆర్ అండ్ బి విజన్ రద్దు చేయడమే అత్యంత బాధాకరం. ప్రజలు చర్చించుకుంటున్నట్లుగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారే గాని ఆర్ అండ్ బి డివిజన్ కళ్యాణ్‌దుర్గం ఎత్తివేసి హిందూపురానికి మార్చమని చెప్పినట్లు ఎక్కడా వినబడలేదు. అతనికి మంత్రి పదవి ఇవ్వలేక ఇలా సంతృప్తి కలుగచేశారని అటు హిందూపురంలో ఇటు కళ్యాణదుర్గంలో జోరుగా చర్చ కొనసాగుతోంది.

ఓ పత్రికలో వచ్చిన హెడ్డింగ్ చూసి ఆనందపడాలో, కింద కళ్యాణదుర్గం డివిజన్‌ను తొలగించినారన్న చేదు వార్తను చూసి బాధపడాలో అర్థం కావడం లేదు. కళ్యాణదుర్గం ఆర్ అండ్ బి డివిజన్‌ను రద్దు చేయడం మూలంగా ఈఈ పోస్టు,24 మంది సిబ్బందిని హిందూపురం డివిజన్ కు వెళ్ళిపోతారు.దీనివల్ల ప్రభుత్వానికి,నష్టం తప్ప ఎవరికీ ప్రయోజనం లేదు.ఇది ముమ్మాటికీ బాలకృష్ణని సంతృప్తి పరచడమే.

ఈ చర్య ప్రభుత్వానికి వృథా ప్రయాస.ఇటు హిందూపురం ప్రజలకు గాని, డిపార్ట్మెంట్ కు గాని,అటు నందమూరి బాలకృష్ణకుకిఅదనంగా ఒనకూరేది ఏమీ లేదు,కేవలం కళ్యాణ దుర్గం ప్రాంతానికి నష్టం చేయడం తప్ప. మంత్రి పదవి ఇవ్వలేని మామ, ఆర్ అండ్ బి డివిజన్‌ను ఇచ్చిసంతృప్తి పరచడాన్ని చూసిన హిందూపురం ప్రజలు చంద్రబాబు విజన్‌కు ఆశ్చర్య పోతుంటే, ఉన్న ఆర్ అండ్ బి డివిజన్‌ని పోగొట్టుకున్న కళ్యాణ దుర్గం ప్రజలు వెనుకబడిన ప్రాంతాన్ని మరింత వెనక్కు నెట్టుతున్నారని అగ్రహా వేషాలు వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణదుర్గం డివిజన్‌ను యధాతతంగా ఉంచాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక కోరుతున్నది.

***– కె.వి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,***
***వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక', అనంతపురం.***

# అలరించిన ఇరుసు ఎత్తే పోటీలు

### మొదటి బహుమతి విజేత కల్లూరు గ్రామానికి చెందిన రాజు..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

యాడికి మండల కేంద్రంలో వెలసిన శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుసు ఎత్తే పోటీలు ప్రజలకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శుక్రవారం చెన్నకేశవ స్వామి ఆలయం ఆవరణలో జరిగిన 'ఇరుసు" ఎత్తే పోటీలలో మొదటి బహుమతిని కల్లూరు గ్రామవాసి కొండ కింద రాజు సాధించాడు. పదివేల రూపాయల మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు.. మొదటి బహుమతిని దాత పెద్దపేట గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తోరెడ్డి రాజారెడ్డి అందించగా రాజా రెడ్డి మిత్రుడు గుండా నారాయణ స్వామిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

రెండవ బహుమతిని నాగిరెడ్డి పల్లి గ్రామవాసి రామానందకు 6 వేల రూపాయలను దాత వంకం నాగమయ్య కుమారుడు రాజు అందించారు. బహుమతులు అందించిన వారిని కమిటీ సభ్యులు సత్కరించారు. మూడవ



ఇరుసు ఎత్తే పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న కల్లూరు గ్రామానికి చెందిన రాజుకు నగదు అందిస్తున్న దృశ్యం

బహుమతిని ఉప్పరపల్లి గ్రామవాసి నారాయణ 4 వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. మూడవ బహుమతి దాతలు కూన వెంకటస్వామి, తె.దే.పా. నాయకులు అందించారు. బహుమతులు అందించిన వారిని కమిటీ సభ్యులు సత్కరించారు.



ఇరుసు ఎత్తే పోటీల్లో రెండవ బహుమతి విజేత నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామానంద, మూడవ బహుమతి విజేత ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నారాయణకు నగదు అందిస్తున్న దృశ్యం

# శేష వాహనంపై చెన్నకేశవ స్వామి దర్శనం

యాదికి, (తెలుగోడు) ఫిబ్రవరి 27 :

యాడికి మండల కేంద్రంలో వెలసిన శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శేషవాహనపై చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఆలయం నందు అర్చకులు భక్తులు ఆధ్వర్యంలో ఉదయం నిత్య పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాభాతిక మంగళ వాయిద్య, గీతా మంగళహారతులు గంగాహరణం (బిందెసేవ) ఆగమనిహిత కార్యక్రమం గ్రామం నందు బలిహరణాలు భగవంతుని తిరుమజ్జ నాధులు ఆరాధన, సహస్రనామ పూజ, ఉత్సవ మూర్తులను పల్లకి యందు ఉంచి గ్రామమున ఊరేగింపు.

***విశ్వరూప సందర్శన..***



ప్రత్యేక అలంకారంలో శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి



శేష వాహనంలో శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఊరేగింపు తో భక్తులకు దర్శనం

మంగళహారతి, మంత్రపుష్పాల సమర్పణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు. ధ్వజారోహణ కార్యక్రమం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు నిర్వహించారు. రాత్రి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి శేష వాహనంలో ఉంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామివారి ఆలయం వద్ద నుండి చిన్న రథంపై కెనరా బ్యాంక్, పాత పోలీస్ స్టేషన్ సర్కిల్. లాలాల వీధి. వైశ్య విధి. కోట వీధి.పెద్దమ్మతల్లి ఆలయం మీదుగా స్వామి వారి ఆలయానికి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



శ్రీదేవి భూదేవి సమేత శివలక్ష్మి చెన్నకేశవ స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు స్వామివారికి ప్రత్యేక అలంకరణ. ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

# నగరంలో హెచ్చుమీరిన భూ దందాలు

### మార్చి నెల ఆఖరులో కలెక్టరేట్ వద్ద ఆందోళన.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్..

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

అనంతపురం నగరంలో భూ దంధాలు ,భూ అక్రమాలకు, విలువైన ఇండ్లు, ప్లాట్లు కబ్జా చేసిన, చేస్తున్న అనంతపురం నగర శాసనసభ్యులు, వారి అనుచరుల ఆగడాలకు నిరసనగా బాధితులతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో మార్చి చివరిలో కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజంగా పార్టీ రైతు కార్మిక ప్రజా సమస్యలపై మాత్రమే కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేసేదన్నారు. కానీ ఇటీవల ఎమ్మెల్యే అండదండలతో తమ భూమి కబ్జాకు గురైందని, ల్లు ప్లాట్లు కబ్జాకు గురైనాయని, అధికార పార్టీ వారు దౌర్జన్యంగా డబ్బులు వసూళ్లకు వస్తున్నారని, బాధితులు చాలామంది పార్టీ ఆఫీసులో ఫిర్యాదు చేస్తున్నారన్నారు. అందువల్ల ఈసారి ఇలాంటి దందాలకు వ్యతిరేకంగా ధర్నా చేసిన పరిస్థితి నగరంలో ఏర్పడిందన్నారు..పాపంపేట భూమి విషయంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించి ,మంత్రులకు సమస్యను తెలియజేస్తే అంతటితో ఆ భూకబ్జాను ఆపివేశారని తెలిపారు, అక్కడి స్థానిక ఎమ్మెల్యే కూడా వారి అనుచరులను మందలించి అదుపులో పెట్టుకొని కబ్జాలకు పోకుండా కట్టడి చేశారన్నారు. గుంతకల్లులో కూడా గుత్తిలో నారాయణ అనే వ్యక్తి కొంత దౌర్జన్యాలకు భూకబ్జాలకు పాల్పడితే ఆ ఎమ్మెల్యే అతనిని పార్టీ నుంచే తొలగించాడు. కానీ అనంతపురం పట్టణంలో అటువంటి దౌర్జన్యాలు కబ్జాలు ఆగకుండా యదేచ్ఛగా కొనసాగుతున్నాయి.పార్టీ ఏమాత్రం చర్య తీసుకోవడం లేదన్నారు. గతంలో సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ గారు అనంతపురం నగరంలో జరుగుతున్న అవినీతి అక్రమాల పైన మాట్లాడామన్నారు. అనంతపురం నగరంలో విచ్చలవిడిగా ఎమ్మెల్యే పేరు చెప్పుకొని అతని అనుచరులు విచ్చలవిడిగా భూ అక్రమాలు భూ దందాలు చేస్తున్నారని గతంలో బహిరంగ సభలోనే విమర్శించారు. కానీ ఇంతవరకు అధికార పార్టీ ఆగడాలు తగ్గలేదన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కూడా ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారన్నారు. టౌన్ ప్లానింగ్ లోను ,పోలీస్ స్టేషన్లోనూ ,మైనింగ్ లోను, ఇతర ప్రభుత్వ శాఖల్లో నెల మామూళ్లు ఎమ్మెల్యే అనుచరులని పేరు చెప్పుకొని పిచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారన్నారు. నగరంలో ఇప్పటికే చాలామంది బాధితులు బయటకు



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్

కూడా రావడం జరిగిందని పేర్కొన్నారు. నగరంలో జరిగిన భూదందా, భూ అక్రమాలు బాధితులకు జరిగిన అన్యాయాల పైన సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బాధితులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి తెలియజేస్తామని పేర్కొన్నారు.ఏ చిన్న సమస్య వచ్చినా ఏ డిపార్ట్మెంట్లో చూసినా కూడా లంచం లంచం , కమిషన్లు లేనిదే ఏ పనులు కూడా జరగడం లేరన్నారు. సామాన్యులకు సైతం ప్రభుత్వ కార్యాలయాలలో ఏ పనులు జరగడం లేదరన్నారు. పోలీస్ అధికారులు కూడా లంచాలు ఇస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. విఆర్ కి పెడితే వాళ్లకు జీతాలు రావు ,సస్పెండ్ చేస్తే సగం జీతాలు వస్తాయి. వి ఆర్ లో పెడితే కుటుంబ పోషణ జరగడానికి కూడా కష్టమవుతుంరన్నారు.అటువంటి పరిస్థితులలో పోలీసులు కూడా లంచాలు ఇస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసు అధికారులు అందువల్లనే అధికార పార్టీ వారితో మోకరిల్లే పరిస్థితి వారికి ఎదురైందని పోలీసు అధికారులు వాపోతున్నారన్నారు. నిజాయితీగా స్వతంత్రంగా పనిచేయాల్సినటువంటి అవసరం ఆసన్నమైందరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామన్న రాష్ట్ర ప్రభుత్వం చిన్న చిన్న ప్రాంతాలలో నుంచి పట్టణ ప్రాంతాలు, పల్లె ప్రాంతాలు గ్రామీణ ప్రాంతాల వరకు గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందన్నారు.

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని జిల్లా వ్యాప్తంగా కార్పొరేటర్లు కౌన్సిలర్లు ఎంపీటీసీలు జడ్పిటిసిలుగా సర్పంచులుగా పోటీ చేసేందుకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి సహాయ కార్యదర్శులు మల్లికార్జున రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఎంఈఓ రవీంద్ర నాయక్

## 40 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

**మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాయక్..**

**టి.సుండుపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

40 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేసినట్లు మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 40 మందికి పరీక్ష సామాగ్రి అందజేశామన్నారు. ఒక్కొక్క విద్యార్థికి ఒక రైటింగ్ పాడ్స్, రెండు పెన్నులు, అందజేశారు. దాత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నంద్యాల వెంకట సిద్ధయ్య కు అభినందించారు. ప్రభుత్వ బడులు, పేద విద్యార్థుల విద్య అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాధనోపాధ్యాయులు అమృ నాయక్, ఆర్జెయుపి మండలాధ్యక్షుడు సిద్దు నాయక్, ఉపాధ్యాయుడు నంద్యాల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



నీటి నమూనాలను పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి గోపిబాల

## ప్రజలకు క్లోరినేషన్ తాగునీటిని సరఫరా చేయాలి

**జిల్లా పంచాయతీ అధికారి గోపిబాల ..**

**హిరమండలం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

ప్రజలకు క్లోరినేషన్ చేసిన తాగునీటిని సరఫరా చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని జిల్లా పంచాయతీ అధికారి ఆర్ గోపిబాల ఆదేశించారు. శుక్రవారం హిరమండలం గ్రామపంచాయతీ పరిధిలో పెద్ద కోరాడ వద్ద ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి త్రాగు నీటిని ఆయన పరిశీలించారు ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ సిబ్బందితో రక్షిత మంచినీటి సరఫరా నీటి నాణ్యత పరీక్షలను ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని వాటర్ ట్యాంకులు వద్ద త్రాగునీటిని సేకరించి, విధిగా పరీక్షలు చేయవలసిందిగా గ్రామ పంచాయతీ కార్యదర్శిని,ఇంజనీరింగ్ అసిస్టెంట్లను,పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు,ఇంచార్జ్ ఈవో కె సాయి ప్రసాద్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మందు బాబులను గుర్తించిన పోలీసులు

## డ్రోన్ కెమెరాలతో ఆకతాయిలు గుర్తింపు

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆకతాయిలను ఎస్ఐ వెంకట మోహన్, సిబ్బందితో కలిసి డ్రోన్ కెమెరాలతో గుర్తించారు. శుక్రవారం మండల శివార్లలో ఐదు మంది బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తుండగా డ్రోన్ కెమెరాల సహాయంతో వారిని పట్టుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



కుటుంబ సాధికార సభ్యులతో మాట్లాడుతున్న సురేష్ బాబు

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయండి

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచించారు. శుక్రవారం వీర్నమలలో కె ఎస్ ఎస్ సర్వేను పరిశీలించారు. పి ఫోర్ ద్వారా నిరుపేదలను గుర్తించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పెన్షన్లు, ఇంటి గృహాల మంజూరు, గ్యాస్ కనెక్షన్ , తల్లికి వందనం తదితర వాటిపై నమోదు చేసుకొని పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మునస్వామి, వెంకటరమణ, ఆనందరెడ్డి, కామరాజు నాయక్, రామ్మూర్తి, కృష్ణా నాయక్,మహమ్మద్ రఫీ, కన్నన్ ,జెయి, బాలరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కలంయోధుల కీర్తికి కిరీటం...

## రెండు దశాబ్దాల నిబద్ధత సేవకు ఘనసత్కారం..

**ధర్మవరం (తెలుగోడు), ఫిబ్రవరి 227 :**
సమాజంలోని అన్యాయాలను ఎండగడుతూ, ప్రజల పక్షాన నిలబడి రెండు దశాబ్దాలుగా అలుపెరగని కలం యుద్ధం సాగించిన అక్షర సైనికులకు అరుదైన గౌరవం లభించింది. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ధర్మవరం ఎన్.జి.ఓ హోమ్‌లో సీనియర్ పాత్రికేయుల సన్మాన మహోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు సద్దాల ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గోగుల చక్రపాణి అధ్యక్షత వహించగా, హరీష్ కుమార్, అడ్డగిరి శ్యాం, జి కేశవ, భుజంగరావు, కే వెంకటసుబ్బయ్య, ఓబుళంపల్లి రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిజం అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది ఒక గొప్ప సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. రెండు దశాబ్దాల పాటు ఒకే ఆశయంతో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం సామాన్యం కాదని, సమాజ హితం కోసం కలం పట్టిన పాత్రికేయులను గౌరవించడం అభినందనీయమని అన్నారు. నిబద్ధతతో పనిచేసే పాత్రికేయులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, నిజాయితీతో పనిచేసే అక్షర యోధులు సమాజానికి దిక్సూచులని కొనియాడారు.
సుదీర్ఘకాలంగా జర్నలిజంలో కొనసాగుతున్న జి కేశవ, భుజంగారావు, పి ప్రసాద్, గ్రందే శ్రీనివాసులు, భాస్కర్ గౌడ్, జయరామిరెడ్డి, సద్దాల ఆదినారాయణ, వెంకటరమణ, ప్రఫుల్లా చంద్ర, కే వెంకటసుబ్బయ్య, గోగుల చక్రపాణిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాసరి సురేష్, చిరంజీవి, అమ్ము, పవనకుమార్, నరసింహులు, రామాంజినేయులు, మహేష్, రమేష్, మహేశ్వర రెడ్డి, పసుపులేటి కళ్యాణ్, బాషా, పవనకుమార్, కృపాకర్, సుధాకర్, మహబూబ్ బాషా, ఎం మారుతీ ప్రసాద్, చలపతి, సూర్యప్రకాష్, సీ సాయి కుమార్, గిరిబాబు, గంగాద్రి, నరసింహులు, సోము, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున పాత్రికేయులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు హాజరై సన్మానితులను అభినందించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి, అక్షర సేవలను స్మరించుకుంటూ ముగిసింది.


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీనియర్ జర్నలిస్టు చక్రపాణి



సీనియర్ జర్నలిస్టులు చక్రపాణి, కేశవని సత్కరిస్తున్న పాత్రికేయులు

## నేడు కుంచిటిగ వక్కలిగల సమావేశం

### జడ్పీటీసీ అనంతరాజు.. కన్వీనర్ నరసింహారెడ్డి..




**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
మండల పరిధిలో రోళ్లకొండ గ్రామ సమీపంలోని శివాలయంలో శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కుంచిటిగ కుల బాంధవుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ వక్కలిగ సంఘం మాజీ అధ్యక్షులు జడ్పీటీసీ అనంతరాజు, మండల పార్టీ కన్వీనర్ నరసింహ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో కుంచిటీగ ఒక్కలిగ సంఘం కార్యవర్గ కాల పరిమితి గత మాసం లో ముగిసిన నేపథ్యంలో నియోజకవర్గం లో కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొవడానికి మండలాల వారిగా డైరెక్టర్ లను ఎంపికకోసం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని కుంచిటీ ఒక్కలిగా కుల బాంధవులందరూ పార్టీలకతీతంగా తప్పకుండా హాజరు కావాలని వారు కోరారు.


ప్రధానోపాధ్యాయుడు కలవటాల మురళీకృష్ణ. .

## నేడు శ్రీ సరస్వతి విద్యా మందిరంలో జాతీయ సైన్స్ దినోత్సవం

### ప్రధానోపాధ్యాయుడు కలవటాల మురళీకృష్ణ. .

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
అమరాపురం శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు కలవటాల మురళీకృష్ణ పేర్కొన్నారు. విజ్ఞాన ప్రదర్శనలు ఉదయం 10-30 గంటలకు ప్రారంభమై 12-30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక పరిసర పాఠశాల చిన్నారులు ఈ సూచించిన సమయంలో వీక్షించవచ్చునని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలవటాల మురళీకృష్ణ తెలిపారు.


నమూనాలను చిత్రీకరిస్తున్న విద్యార్థులు

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## హిందూ--ముస్లిం భాయి భాయి సందేశం..

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 227 :**
నల్లమాడలోని పాత మసీదు వద్ద శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పొరకల రమణ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులు సాయంత్రం ఉపవాస విరమణ అనంతరం ఈ విందులో పాల్గొన్నారు. నల్లమాడ పరిధిలోని మూడు మసీదుల నుండి పెద్ద సంఖ్యలో ముస్లింలు హాజరై సామూహిక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా పొరకల రమణ మాట్లాడుతూ "హిందూ-ముస్లిం భాయి భాయి అనే భావనతోనే ఈ విందు ఏర్పాటు చేశాం. కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తున్న సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం పుణ్యకార్యంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. విందుకు హాజరైన ప్రతి ఒక్కరికి పొరకల రమణ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని, శాంతి సౌభ్రాతృత్వాలే సమాజానికి బలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నల్లమాడలో ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు డుంగావత్ రమేష్ నాయక్, అబ్దుల్ రఫీ, గౌస్ బాషా, టీ.డీ కేశవరెడ్డి, సలాం ఖాన్, రమణ, నరసింహారెడ్డి, షరీఫ్, షంషీర్, ఎన్ హెచ్ భాష, రాజు, తిరుపాలరెడ్డి, సుభహాన్, వెంకటేష్ నాయక్, చిన్న, అన్వర్, గణేష్, అనిల్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.


ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్న దృశ్యం


ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్న దృశ్యం

## నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### మండల టీడీపి నాయకులు

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
మార్చి 1న ఆదివారం అయినందున ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు ఒక రోజు ముందుగా ఫిబ్రవరి 28వ పంపిణీ చేయనున్నట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు. కొత్తగా మంజూరైన 8,977 వితంతు(స్పౌస్) పెన్షన్‌లతో కలిపి మొత్తం 62,76,322 మంది పింఛనుదారులకు రూ. 2725.79 కోట్లు స్వర్ణ గ్రామం/ స్వర్ణ వార్డు సిబ్బంది పింఛనుదారుల ఇంటివద్ద అందజేస్తారని రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా అగళి మండల వ్యాప్తంగా వివిధ కేటగిరీల క్రింద వున్న పింఛనుదారులకు స్వర్ణ గ్రామ/ స్వర్ణ వార్డ్ సిబ్బంది పంపిణి చేస్తారని అన్నారు . పంపిణీ చేయగా మిగిలిన పెన్షన్‌లను 2 మార్చి 2026న సచివాలయ సిబ్బంది పింఛనుదారుల ఇంటివద్దనే పంపిణీ చేస్తారని మండల టిడిపి నాయకులు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఇప్పటివరకు పింఛన్ల మొత్తంగా రూ. 57,808.68 కోట్లు ఖర్చు చేయటం జరిగిందని,ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సామాజిక భద్రత పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం అని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు.


మాట్లాడుతున్న మండల టిడిపి నాయకులు

## సోము వీర్రాజుపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి

### బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
శాసనమండలి సాక్షిగా గురువారం జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని, ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.

## కాకి పాఠశాల తనిఖీ

### ఎం ఇ ఓ శ్రీధర్ ..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
మండలంలోని కాకి ఆదర్శ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి ఎస్ ఎన్ శ్రీధర్ సందర్శించారు. అనంతరం ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు నిర్వహిస్తున్న జి ఎఫ్ లో భాగంగా ఒకటవ తరగతి విద్యార్థులకు వర్ణమాలను ఎలా బోధించాలో తెలిపారు ప్రతి విద్యార్థికి ఒక ఫ్లాష్ కార్డ్ ను ఇచ్చి వాటిని గట్టిగా పలికించారు. అక్షరాలతో ఏర్పడే పదాలను పలికించారు. తరువాత మూడు నాలుగు ఐదు మూడు నాలుగు తరగతి విద్యార్థులను వారి సామర్థ్యాల ఆధారంగా విభజించి స్కై మౌంటెన్ స్ట్రీమ్ గ్రూపుల వారిని ఆంగ్ల అక్షర లతో ఏర్పడే పదాలను పలికించారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలలన్నీ ప్రభుత్వం అందించిన 63 బోధన సామాగ్రితో ఉన్న జుదాయి పిటారాను తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.


విద్యార్థుల సృజనాత్మకతను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్


ఫ్లాష్ కార్డు ద్వారా అక్షరాలను గుర్తిస్తున్న విద్యార్థులు

# శరవేగంగా రోడ్డు నిర్మాణం పనులు

## పరిశీలించిన డి ఈ వెంకటేశ్వర్లు..

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
ఇనగలూరు హళ్ళికెర గ్రామ ప్రజలకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. మండల నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లారు దీంతో వారి యొక్క ప్రత్యేక చొరవ ద్వారా మండల పరిధిలోని నరసంభూది గ్రామం నుండి హళ్లికెర గ్రామం వరకు 2.5 కోట్లు నిధులు మంజూరై బీటి రోడ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇంజనీరింగ్ అసిస్టెంట్ బొప్పరాజుతో కలిసి జరుగుతున్న నిర్మాణం పనులను పంచాయతీరాజ్ డీఈ వెంకటేసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతంగా పూర్తి చేయడమే కాక ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా సౌకర్యం కల్పించాలని అదేవిధంగా పనులు నాణ్యతగా చేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకూడదని కాంట్రాక్టర్ బాల రంగయ్య కు సూచించారు. తొందరగా రోడ్డు పనులు పూర్తిచేసి ప్రజలకు ముందుకంటే సౌకర్యవంతమైన రోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకటేశులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బొప్పరాజు, కాంట్రాక్టర్ బాలరంగయ్య పాల్గొన్నారు.


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డిఈ వెంకటేషులు


ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమైన ఎంపీడీఓ నాగేశ్వరావు

## ఉపాధి శ్రామికులకు పనులు కల్పించండి

### ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి ..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
ఉపాధి శ్రామికులకు ఆయా గ్రామాల్లో విరివిగా పనులు కల్పించాలని ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో ఉపాధి శ్రామికులకు ఉపాధి పనులు కల్పించాలని, అందరు ఫీల్డ్ అసిస్టెంట్ లు, టెక్నికల్ అసిస్టెంట్ లు అన్ని గ్రామాలలో ఉపాధి శ్రామికులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మండలంలోని ఉపాధి శ్రామికులు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నాగేశ్వర్ శాస్త్రి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎ పి ఓ ఓబుళప్ప, టెక్నికల్ అసిస్టెంట్ లు ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## 1న అంబేద్కర్ గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష

### ప్రిన్సిపాల్ తాళంకి వెంకట అపర్ణ,,

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష మార్చి 1 వ తేదీ నిర్వహిస్తున్నట్లు అమరాపురం మండలం హల్కూరు గ్రామంలో ఉన్నడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ తాలంకి వెంకట అపర్ణ తెలిపారు. ఉదయం 9.30 నుండి 11.00 గంటల వరకు 5 వ తరగతి వారికి, మధ్యాహ్నం 12.00 నుండి 1.30 గంటల వరకు ఇంటర్మీడియట్ వారికి 3.00 గంటల నుండి 4.30 గంటల వరకు ఐఐటి, నీట్ విద్యార్థులకు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తాళంకి వెంకట అపర్ణ తెలిపారు. అదే విధంగా 6,7,8,9,10 తరగతులలో మిగులు సీట్ల భర్తీకి మార్చి 8వ తేదీ ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఆరు, ఏడు తరగతులకు ఉదయం 10.00 గంటల నుండి 11.30 గంటల వరకు, ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు మధ్యాహ్నం 2.00 నుండి 3.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్లను https://apbragcet.apcfss.in వెబ్‌సైట్‌నుండి పొందవచ్చున్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగా చేరుకోవాలని అమరాపురం మండలం హల్కూరు గ్రామంలో ఉన్నడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ తాలంకి వెంకట అపర్ణ తెలిపారు.




మాట్లాడుతున్న ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు

## సిఆర్పిలతో ప్రత్యేక సమావేశం

### ఎంఈఓ-2 సి ఎస్ నాయుడు..

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
సిఆర్‌పిలతో శుక్రవారం ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఓ-2 చంద్ర శేఖర్ నాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిఆర్పి లకు పలు సూచనలు చేశారు. ప్రతి రోజూ రెండు పాఠశాలలను తనిఖీ చేయాలని,జాదూ పిటార బాక్స్ లోని వివిధ రకాల ఆట బొమ్మలు 1,2 తరగతులకు ఎలా వివరించాలని అవగాహన కల్పించారు. ఏపాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రామ్ చేయకున్నా కంప్లైంట్ చేయాలన్నారు,మార్చి 31 నాటికి ప్రతి విద్యార్థి చదవడమే కాకుండా వ్రాయడం కూడా రావాలన్నారు. ప్రభుత్వం చాలా మెటీరియల్ పిల్లలకు సప్లై చేసింది ప్రతి నెల రైస్,గుడ్లు, చిక్కి అందిన వెంటనే యాప్ లో అప్డేట్ చేయాలి ఈ పని తప్పకుండా ప్రతి ప్రధానోపాధ్యాయులు చేయాలని చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ ఓ-2 చంద్రశేఖర్ నాయుడుతో పాటు సి ఆర్ పి లు పాల్గొన్నారు

## పాఠశాలలకు జుదాయి పితర అభ్యాసన సామాగ్రి పంపిణీ

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
మండలంలోని 6 ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జుదాయి పితర అభ్యసన సామాగ్రిని ఎం ఇ ఓ శ్రీధర్ శుక్రవారం అందించి వాటిని పరిశీలించారు. ఈ సామాగ్రిని సక్రమంగా ఉపయోగించాలని జాతీయ విద్యా విధానం ( ఎన్ ఇ పి ) 2020 ప్రకారం 3 నుండి 8 సంవత్సరాల పిల్లల కోసం రూపొందించిన మ్యాజిక్ బాక్స్ (అభ్యసన సామాగ్రి) ఇందులో 63 రకాల వస్తువులు,బొమ్మలు, ఆటలు, కథల పుస్తకాలు ,ఫజిల్స్, పోస్టర్లు ఉంటాయన్నారు. ఇది ఆటల ద్వారా నేర్చుకునేందుకు సహకరిస్తుందన్నారు. పిల్లలలో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనలు అన్వేషణలను పెంపొందిస్తుందని పిల్లలు ఈ సామాగ్రిని చక్కగా వినియోగించుకునే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. వీటిని ఎక్కడో మూలన పక్కన పెట్టకుండా పిల్లలకు అందుబాటులో ఉంచి వాటితో వెనకబడిన విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగుపరుచుకునే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. వాటిని స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.


అభ్యాసన సామాగ్రిని పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

## నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### మండల కన్వీనర్ కృష్ణమూర్తి .. వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్.. వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ హెచ్. దాదా పీర్.. అగ్రహారం క్లస్టర్ కో కన్వీనర్ నవీన్..






**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు శనివారం సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేస్తారని మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, డైరెక్టర్ దాదా పీర్, టిడిపి మండల క్లస్టర్ కన్వీనర్ అగ్రహారం నవీన్ పేర్కొన్నారు. గ్రామ/బూత్‌లలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బూత్ కో కన్వీనర్లు,యూనిట్ ఇంచార్జీ, క్లస్టర్ ఇంచార్జీ,డీలర్లు, పాల్గొనాలని వారు కోరారు.



మాట్లాడుతున్న సమతా సైనిక్ దళ్ అధికార రాష్ట్ర ప్రతినిధి రంగయ్య

## అయేషా మీరా హత్య కేసులో సుప్రీం తీర్పుపై పునరాలోచించాలి

**సమతా సైనిక్ దళ్ అధికార రాష్ట్ర ప్రతినిధి రంగయ్య..**

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
రాష్ట్రంలో సంచలనం రేపిన అయేషా మీరా హత్య కేసులో సుప్రీం తీర్పుపై పునరాలోచన చేయాలని సమతా సైనిక్ దళ్ అధికార రాష్ట్ర ప్రతినిది రంగయ్య అన్నారు. 19 సంవత్సరాల సుదీర్ఘ వాదనల మేరకు న్యాయం చేయకుండా అమ్మాయి అవశేషాలను ఖననం చేయండి అని సుప్రీం ప్రకటించటం బాధాకరం, దురదృష్టకరం అని తెలిపారు. సిబిఐ మొదలు హైకోర్టు, సుప్రీంకోర్టులో కూడా అమ్మాయికి న్యాయం జరగకపోతే సామాన్య ప్రజలు న్యాయస్థానాలపై నమ్మకం కోల్పోవలసి వస్తుందని తెలిపారు. ఎన్డీఏ కూటమిలో సుప్రీం పావుగా మారిందా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై ఎందుకు న్యాయం జరగడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితులను ఒక ప్రజా ప్రతినిధి కుమారుడి పేరును స్వయాన తల్లిదండ్రులు సుప్రీంకు తెలిపినా పోలీసులు కనీస విచారణ కూడా చేయకపోవడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హత్యాచారం , హత్యకుగురైన పదిహేడు ఏళ్ల అమ్మాయికి న్యాయం చేయని చట్టాలను తగలబెట్టడని రంగయ్య గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక అమ్మాయి మీద జరిగిన హత్య హత్యాచారం గా కాదని న్యాయదేవత సాక్షిగా సుప్రీం లాంటి అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేయడం లో విఫలం అని ఆయన విమర్శించారు. దళితుడైన సత్యంబాబును ప్రధాన ముద్దాయి అంటూ ఎనిమిది సంవత్సరాలు యావజ్జీవ శిక్షను విధిస్తూ ఇప్పుడు ఆధారాలు లేవంటూ ఆయన విడుదల చేయటం న్యాయస్థానాలపై ప్రజలకు ఉండే నమ్మకాన్ని పూర్తిగా కోల్పోతున్నారన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తునన మండల విద్యా శాఖఅధికారి యం. నాగేశ్వర నాయక్

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మండల విద్యా శాఖఅధికారి యం. నాగేశ్వర నాయక్ ..**

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
2026-27 విద్యా సంవత్సరానికి సంబందించి విద్యాహక్కు చట్టం కింద ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారభించామని మండల విద్యా శాఖఅధికారి యం. నాగేశ్వర నాయక్ తెలిపారు, విద్య ప్రతి చిన్నారికి హక్కు, ఆ హక్కును అమలు చేయడంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో 25 శాతం సీట్లను ఆర్థికంగా బలహీన వర్గాల పిల్లలకు కేటాయించడం జరుగుతుంది, విద్యార్థుల ఫీజులను ప్రభుత్వం నేరుగా సంభంధిత ప్రైవేట్ పాఠశాలలకు చెల్లిస్తుంది, దీని ద్వారా పేద మరియు అట్టడుగు వర్గాల పిల్లలు కూడా నాణ్యమైన విద్యను పొందే అవకాశం కలుగుతుంది అని తెలిపారు. అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు సమీప గ్రామ /వార్డు సచివాలయ సిబ్బందిని సంప్రదించి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశన్ని వినియోగించు కోవాలని మండల విద్యా శాఖాధికారి నాగేశ్వర నాయక్ తెలిపారు.



పాల కేంద్రాల్లో తనిఖీ చేస్తున్న ప్రాంతీయ పశు వైద్యశాల ఇంచార్జి సహాయ సంచాలకులు డా .వాసా శ్రీనివాస్

## పాల కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

**ప్రాంతీయ పశు వైద్యశాల ఇంచార్జి సహాయ సంచాలకులు డా వాసా శ్రీనివాస్**

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
మండల పరిధిలోని పలు పాలసేకరణ కేంద్రాలను ప్రాంతీయ పశు వైద్యశాల ఇంచార్జి సహాయ సంచాలకులు డా వాసా శ్రీనివాస్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇటీవల కాలంలో రాజమహేంద్రవరంలో కల్తీ పాలు సేవించి ప్రజలు అస్వస్థతకు గురైనా ఘటన వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారులు ఆదేశాలతో తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలు సేకరణదారులు, వాటిని మీ దగ్గర ఉన్న పరికరాలతో తనిఖీలు చేసి పాలు సేకరించాలన్నారు. ప్రజలు కూడా అప్రమతంగా ఉండాలన్నారు.అలాగే పాలు చిక్కదనం కోసం కొందరు యూరియా, పిండి, డిటర్జెంటు కలిపి కల్తీ పాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. మరి కొందరు వాటి నిల్వ సామర్థ్యన్నీ పెంచడానికి ఫార్మాలిన్ కలుపుతున్నారు.అటువంటి కల్తీ పాలు తీసుకోవడం వల్ల కిడ్నీ, కాలేయ, శ్వాసకోశ, జీర్ణవ్యవస్థ, సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. కల్తీకి పాల్పడే పాలసేకరణదారూ లపై చట్టపరమైన చర్యలను తీసుకుంటారనీ స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో కొత్తపల్లి డా భారతీ, పశువైద్య సిబ్బంది సూర్యబాబు, పార్థ సారధి, రామచంద్ర రెడ్డి, మారుతి శివ పాల్గొన్నారు

## పెండింగ్ కేసులు త్వరగతిన పూర్తి చేయాలి

**పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.. డిఎస్పి వెంకటేశ్వరరావు ..**

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
స్టేషన్లో ఉన్న పెండింగ్ కేసులు, త్వరగతిక పూర్తిచేయాలని, జమ్మలమడుగు డివిజనల్, సూపరిండెంట్ పోలీస్ అధికారి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ముద్దనూరు (యు.జి) పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని పలు రికార్డులను పరిశీలించారు. కొన్ని పెండింగ్ లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించి, నిజమైన బాధ్యతలకు న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకుంటూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్టేషన్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, స్వచ్ఛ రథం ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా బందోబస్తు పై తగు సూచనలు ఇస్తూ డి.ఎస్.పి, వెంకటేశ్వరరావు,సీ.ఐ. నగేష్ బాబు. చర్చించినట్లు తెలుస్తోంది.



ముద్దనూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేస్తున్న డిఎస్పి వెంకటేశ్వరరావు


# మంత్రాలయంలో జనసేన సభ్యత్వ నమోదుకు శ్రీకారం

**సభ్యత్వం భద్రతకు ప్రామాణికం..**
**క్షేత్రస్థాయిలో ఉద్యమంలా సభ్యత్వ నమోదు..**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కర్నూలు పార్లమెంట్ ఇంచార్జ్ చిలక మధుసూదన్ రెడ్డి ..**



మాట్లాడుతున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
మంత్రాలయంలోని రాగసుధ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై విస్తృత చర్చ జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కర్నూలు పార్లమెంట్ ఇంచార్జ్ చిలక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం అవుతోందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామంలో ఉద్యమంలా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రూ.400 చెల్లించి సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి పార్టీ భరోసా లభించడమే కాకుండా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కలుగుతుందని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి బి. లక్ష్మన్న మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేస్తున్నామని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా చేపడతామని పేర్కొన్నారు. సమావేశానికి ముందు చిలక మధుసూదన్ రెడ్డిని జనసేన ఇన్ చార్జ్ వాల్మీకి బి. లక్ష్మన్న శాలువాలతో సన్మానించి పూలమాలలతో ఘనంగా సత్కరించి, రాఘవేంద్ర స్వామి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల జనసేన పార్టీ అధ్యక్షులు సి. వీరారెడ్డి, పెద్దకడబూరు మండల అధ్యక్షులు జి. బజారప్ప, పార్టీ ఉపాధ్యక్షులు అలీబాషా, మంత్రాలయం మండల అధ్యక్షులు బీవీ రవిచంద్ర, మండల నాయకులు సయ్యద్, గౌడగళ్ళు చంద్ర, అగసులదిన్నె గ్రామ అధ్యక్షులు నాగరాజు, తోవి తిక్కయ్య, ఈరప్ప, ఎర్రిస్వామి, బాపురం చెన్నారెడ్డి, కంసాలి విశ్వనాథ్, బి. రాఘవేంద్ర, వరప్రసాద్, లోకేష్ తదితర పాల్గొన్నారు.




చిలక మధుసూదన్ రెడ్డిని సన్మానిస్తున్న జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వాల్మీకి లక్ష్మన్న. జనసేన పార్టీ నేతలను సన్మానిస్తున్న దృశ్యం

# ఏప్రిల్ 1 నుంచి వికసిత్ భారత్ జీ-రామ్ జీ అమలు

**ప్రతి కుటుంబానికి 125 రోజుల ఉపాధి హామీ..**
**సకాలంలో వేతనాలు చెల్లింపు ..**
**ఏపీఓ చంద్రశేఖర్ ..**



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో చంద్రశేఖర్

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
ఏప్రిల్ 1వ తేదీ నుంచి వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం అమలులోకి వస్తుందని ఏపీఓ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓ జీఎస్‌డబ్ల్యూఎస్ లక్ష్మన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ జీ రామ్ జీ చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల పని దినాలు కల్పించనున్నట్లు తెలిపారు. నీటి భద్రత, వ్యవసాయానికి మద్దతు కలిగిన పనులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల కనెక్టివిటీ, జీవనోపాధి అవకాశాల పెంపు వంటి పనులు ఈ పథకం కింద చేపట్టనున్నట్లు వివరించారు. డిజిటల్ వ్యవస్థ ద్వారా హాజరు నమోదు, వేతన చెల్లింపులు నిర్వహించబడతాయన్నారు. గ్రామ పంచాయతీలో పని కోరిన వెంటనే పనులు కల్పించడమేకాక, పని లభించని పక్షంలో నిరుద్యోగ భృతి చెల్లించనున్నట్లు స్పష్టం చేశారు. వేతనాలు నిర్ణీత గడువులో చెల్లించకపోతే ఆలస్యానికి పరిహారం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రైతుల ప్రయోజనార్థం పీక్ వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల వరకు పనులను నిలిపివేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా వ్యవసాయ పనులకు అంతరాయం లేకుండా రైతులకు సహకారం లభిస్తుందని చెప్పారు. పారదర్శకత, సామాజిక రక్షణ చర్యల్లో భాగంగా ఏఐ, జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం వికసిత్ భారత్ జీ రామ్ జీ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం గోడపత్రికలను విడుదల చేస్తున్న అధికారులు

## వైభవంగా స్వర్ణరథోత్సవం

**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
శ్రీశైలం మహా క్షేత్రంలోఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు శ్రీస్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించారు. ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించారు. స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు నిర్వహించారు.



స్వర్ణ రథం దగ్గర పూజలు చేస్తున్న అర్చక స్వాములు



శ్రీశైల పురవీధుల్లో స్వర్ణ రథంపై విహరిస్తున్న స్వామి

అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవం నిర్వహించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు అలరించాయి. అదేవిధంగా రథోత్సవంలో సంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది. స్వర్ణరథోత్సవంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, హిందూధర్మపరిరక్షణ ట్రస్ట్ ఛైర్మెన్ డా. దాసరి శ్రీనివాసులు, అర్చకస్వాములు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు,సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




శ్రీశైల పురవీధుల్లో స్వర్ణ రథంపై విహరిస్తున్న స్వామి అమ్మవార్లు . కళాకారుల విన్యాసాలు



## మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా కమ్మరి పద్మావతి

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన కమ్మరి పద్మావతి బీజేపీమహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించిన పార్టీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెంకట సుజాత, మాలతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి నాయుడు, జిల్లా నాయకులు గురురాజ్ దేశాయ్ , ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు దయాసాగర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



చర్చికి విరాళం అందిస్తునన జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు మురహరిరెడ్డి

## ఏబియం చర్చికి రూ. లక్ష విరాళం

**జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు మురహరిరెడ్డి..**

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
ఎమ్మిగనూరు నియోజకవర్గం కడివెల్ల గ్రామంలోని ఏబియం చర్చి శిఖరం నిర్మాణానికి వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కెఆర్ మురహరి రెడ్డి లక్ష రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఏ.బీ.ఎం సంఘం నిర్వాహకులు జి.సులోమాన్, జీ.రాజన్న, జి.జమ్మన్న, జి.సుధాకర్, జి.జీవరత్నం, ఎస్.శాంతన్న, కానిపోగు పెద్దయ్య, జి.అలీషా, జి.రాముడు, పి.బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ప్రారంభోత్సవానికి రానున్న ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడు

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
స్వచ్ఛరథం ప్రారంభానికి జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, హాజరవుతున్నట్లు ఎంపీడీవో రాధాకృష్ణ వేణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్నరోటరీ క్లబ్ ఆవరణంలో జరిగే ఈ కార్యక్రమానికి, జిల్లా నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులతో మండల గ్రామ ప్రతినిధులతో పాటు మండలంలోని అధికారులు అందరూ పాల్గొంటారని తెలిపారు.

అయితే ఇంత చిన్న ప్రాజెక్టు కోసం ఎమ్మెల్యేలు జిల్లా అధ్యక్షులు వచ్చే అవకాశాలు ఉన్నాయా, వస్తే గొప్పగా ఉంటుంది, వాళ్లు హాజరు కాకపోతే అధికారుల ప్రకటనలు ఏ స్థాయిలో ఉంటాయి, ఇది అధికారులు ఆలోచించాల్సిన విషయం ఇంటింటికి మీ దగ్గర ఉన్న వ్యర్థ పదార్థాలు మాకు ఇవ్వండి మీకు ప్రభుత్వ ఆదేశాల సారం ఇచ్చిన పదార్థాలు అందజేస్తామంటూ జరుగుతున్న కార్యక్రమం ఎంతవరకు సక్సెస్ అవుతుంది.




అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించడానికి వెళ్తున్న ఆలయ సిబ్బంది


## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 27 :**
శ్రీశైలం మహా క్షేత్రంలో చైత్రమాసంలో పౌర్ణమి తరువాత శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 7న ఈ కుంభోత్సవం నిర్వహించనున్నారు. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు,గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం, శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పిస్తారు. ఇందులో భాగంగా అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించారు. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించారు.

# విరోష్ జంట పోస్టులకు మిలియన్లకొద్దీ వ్యూస్



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మికలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26, గురువారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు విజయ్, రష్మిక మెడలో తాళి కట్టడంతో వీరి వివాహం సంప్రదాయబద్ధంగా పూర్తయ్యింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో హిందూ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగింది. పెళ్లి అనంతరం నూతన దంపతులు తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వివాహ వేడుక ఫొటోలను షేర్ చేస్తూ రష్మిక హృదయాన్ని తాకే సందేశాన్ని పోస్ట్ చేశారు. హాయ్ మై లవ్స్.. నా భర్త విజయ్ దేవరకొండని పరిచయం చేస్తున్నాను అంటూ ప్రారంభించిన ఆమె, విజయ్ తన జీవితంలో ఎంత ప్రత్యేకమో భావోద్వేగంగా వివరించారు. నిజమైన ప్రేమ అంటే ఏమిటో చూపించిన వ్యక్తి విజయ్ అని, ప్రతిరోజూ పెద్ద కలలు కనమని ప్రోత్సహించిన వ్యక్తి ఆయనేనని చెప్పారు. తనలోని పాజిటివిటీని వెలికితీసిన వ్యక్తి విజయ్ అంటూ, 'నేను ఈ వ్యక్తి గురించి ఒక పుస్తకం రాయగలను' అని రష్మిక పలు ఫొటోలు షేర్ చేశారు. అలానే విజయ్ దేవరకొండ కూడా భావోద్వేగ పోస్టుతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఒక రోజు ఆమెను చాలా మిస్ అయ్యాను. ఆమె ఉంటే నా రోజు ఇంకా బాగుండేదని అనిపించింది. ఆమెతో ఉంటే ఎక్కడైనా ఇంటి అనుభూతి కలుగుతుందని భావించాను. అందుకే నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నాను. 26.02.2026' అంటూ తన ప్రేమను వ్యక్తం చేస్తూ పిక్స్ షేర్ చేశారు. అయితే విజయ్ దేవరకొండ పెట్టిన పోస్ట్‌కి కొద్ది గంటలలోనే 13 మిలియన్స్‌కి పైగా వ్యూస్ రాగా, రష్మిక పోస్ట్‌కి 15 మిలియన్స్‌కి పైగా వ్యూస్ వచ్చినట్టు తెలుస్తుంది. అంటే ఇద్దరికి కలిపి 28 మిలియన్స్‌కి పైగానే వ్యూస్ వచ్చాయి. ఇది సరికొత్త రికార్డ్ అంటున్నారు. భారతీయ సెలబ్రిటీల వివాహ జీవితాలలో ఇదో సరికొత్త రికార్డ్ అని చెబుతున్నారు. ఇక వీరి రిసెప్షన్ మార్చి 4న హైదరాబాద్ వేదికగా అట్టహాసంగా జరగనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ నూతన దంపతులు కలిసి రణబాలి అనే పీరియడ్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. భార్యాభర్తలుగా మారిన తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.



# ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో కొత్త జంట సందడి

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.

# కామెడీలో కథాత్మక జోడింపు





శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకంపడా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు. ఒకానొక దశలో హీరోయిన్ క్యారెక్టర్‌పైనే ఆడియన్స్‌కి అనుమానం కలిగేలా చేశాడు. ఈ క్రమంలో బాగా నవ్వించాడు కూడా. ఇంట్రవెల్ బ్యాంగ్‌లో అసలు విషయం రివీల్ చేసి, అందరికీ షాక్ ఇచ్చాడు. సెకాండాఫ్ అంతా అసలు కథను నడిపించాడు. చివరకు వినోదాత్మకంగా ముగింపు పలికాడు. ఓ విధంగా ఇది హీరోయిన్ కథ. ఆమె జీవితంలోకి హీరో రావడం, ఆమె జీవితానికి ఓ అర్థాన్నివ్వడంతో కథ ముగిసింది. మొత్తంగా ప్రథమార్ధం కామెడీగా, ద్వితీయార్ధం కాస్తంత కామెడీ, కాస్తంత ఎమోషన్స్‌తో సరదాగా సినిమా గడిచిపోయింది..ఎప్పటిలాగే మంచి జోష్‌తో తెరపై శ్రీవిష్ణు సందడి చేశారు. మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే బిరుదుని సార్థకం చేశాడు. ఇక ఇందులో కీలక పాత్ర పోషించిన నయన్‌సారిక కూడా చాలా బాగా నటించింది. నిజానికి ఆ అమ్మాయిది చాలా బరువైన పాత్ర. అతి తక్కువ పిరియడ్‌లో ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా తన అదృష్టమే. ఇక కమెడియన్ సత్య ఎప్పటిలాగే అందర్నీ నవ్వించాడు. ఇక మిగతా నటీనటులంతా తమతమ పాత్రలకు న్యాయం చేశారు.

# ప్రాణస్నేహితులిద్దరూ వివాహంతో ఒక్కటయ్యారు



క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. పెళ్లి అనంతరం విజయ్?రష్మిక తమ వివాహ వేడుక ఫోటోలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. దీంతో 'విరోష్' జంటకు అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది.ఇదిలా ఉండగా, రష్మికకు స్నేహితురాలైన కళ్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్-రష్మికల పెళ్లి ఫోటోను షేర్ చేస్తూ ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చారు. అత్యంత దయగల అమ్మాయి తన ప్రాణ స్నేహితుడిని వివాహం చేసుకోవడం నేను చూశాను. ఆమె అతడి వైపు అడుగులు వేస్తూ వస్తున్నప్పుడు ఇద్దరి కళ్లలో కనిపించిన ఆనందభాష్పాలు వారి ప్రేమకు గుర్తులుగా మారాయి అంటూ పేర్కొన్నారు. అలాగే, ఆమె ప్రతి అడుగు ఎన్నో భావోద్వేగ క్షణాలను మోసుకువస్తున్నట్టుగా అనిపించింది. వారి మౌనమే ప్రతిదానికి సమాధానంగా నిలిచింది. స్నేహంగా మొదలై ప్రేమగా మారిన ఈ జంటను ఇలా చూడటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. వీరికి ఇది మరో అందమైన ప్రారంభం అని కళ్యాణి తన పోస్ట్‌లో తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు ఆమె పోస్ట్‌ని షేర్ చేస్తూ, నూతన దంపతులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలలో కలిసి నటించిన ఈ జంట ఇప్పుడు భార్య భర్తలుగా మారారు. స్నేహం ప్రేమగా మారి ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవ్వడం అభిమానులను ఆనందంలో ముంచెత్తుతోంది.టాలీవుడ్‌లో ఈ పెళ్లి వేడుక హాట్ టాపిక్‌గా మారగా, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కొత్త జంటకి ఆశీస్సులు అందిస్తున్నారు.

# దీపిక అవకాశాలు చేజార్చుకుంటోందా



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెళి ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.